టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
GST IN - 36FDKPS 1308PZX
అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్
- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్
tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter
ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 09
సంచిక : 76
పేజీలు : 5
ఆదివారం 19 అక్టోబర్, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# మార్కెట్‌లో... 'శంకర్‌దాదా ఎంబీబీఎస్'లు

## నిలిపిన ప్రాణాల కంటే తీసినవే ఎక్కువ!

**టీ మీడియా ,అక్టోబర్18 , హైదరాబాద్ :**
కేవలం ప్రథమ చికిత్స అందించడానికి మాత్రమే అనుమతి పొందిన ఆర్?ఎంపీ వైద్యులు స్థాయికి మించి వైద్యం చేస్తూ ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్నారనే విమర్శలు నల్గొండ జిల్లాలో తీవ్రమవుతున్నాయి. నిపుణులైన వైద్యుల వద్దకు వెళ్లేందుకు మొదటగా ప్రథమ చికిత్స అందించాల్సిన కొందరు ఆర్?ఎంపీలు ఇంజెక్షన్లు, స్కానింగ్‌లు, ఎక్స్‌రేలు, అల్ట్రాసౌండ్ స్కానింగ్‌కు సిఫార్సు చేయడం, పరీక్షల కోసం చీటి రాసి డాక్టర్లుగా చలామణి అవుతున్నారు. మార్కెట్‌లో వీరు శంకర్?దాదా ఎంబీబీఎస్?లుగా కొనసాగుతున్నారు.

**ప్రజారోగ్యానికి ముప్పు :**
ఈ ఆర్?ఎంపీలు కేవలం అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక చికిత్స అందించడానికి, రోగి పరిస్థితిని అంచనా వేసి త్వరగా మెరుగైన వైద్య సదుపాయాల వద్దకు పంపించడానికి మాత్రమే అర్హులు. కానీ కొంతమంది మాత్రం తమ పరిధిని దాటి పూర్తి వైద్య పరిజ్ఞానం లేకుండానే హెవీ డోస్ ఉన్నటువంటి యాంటీ బయాటిక్స్, స్టెరాయిడ్ ఇంజెక్షన్లు, ఇతర ప్రమాదకరమైన మందులను రోగులకు ఇస్తున్నారు. ఇలా తప్పుడు చికిత్సలు చేయడంతో రోగులకు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు, అంటువ్యాధుల నిరోధక పెరగడం, కొన్నిసార్లు ప్రాణాపాయం కూడా సంభవించవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో అర్హత కలిగిన వైద్యులు అందుబాటులో లేకపోవడం, ప్రజలు తక్కువ ఖర్చుతో త్వరగా చికిత్స పొందాలనే ఉద్దేశంతో ఈ ఆర్?ఎంపీలను ఆశ్రయించడం వంటి కారణాల వల్ల మార్కెట్?లో శంకర్?దాదా ఎంబీబీఎస్?లు పెరుగుతున్నారు.

**ఇటీవల వెలుగు చూసిన కొన్ని ఘటనలు**
దేవరకొండ నియోజకవర్గంలో గిరిజన, చెంచు గూడెంలు



అధికంగా ఉన్నారు. ఇక్కడ నివసించే వారు వ్యవసాయం, కూలీ పనులు చేస్తూ కాలం గడుపుతుంటారు. ఏ రోగం వచ్చినా వారికి అందుబాటులో ఉండే కొండమల్లేపల్లి, దేవరకొండ, మాల్?, పోలేపల్లి, చందంపేట, నేరెడుగొమ్ము ఆర్ఎంపీలను ఆశ్రయిస్తుంటారు. ఏజెన్సీ ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని ఆర్?ఎంపీలు ఎంబీబీఎస్ వైద్యుల తరహాలో చికిత్సలు నిర్వహిస్తున్నారు. ఇటీవల నేరెడుగొమ్ము మండలంలో ఓ వ్యక్తి మద్యం మానేసేందుకు వారి కుటుంబ సభ్యులు ఆర్ఎంపీ వైద్యుని వద్దకు వస్తే నాలుకకు ఇంజెక్షన్ ఇవ్వడంతో వికటించి పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ రిఫర్ చేశారు. ఫిర్యాదు మేరకు చివరికి ఆ క్లినిక్‌ను సీజ్ చేశారు. దేవరకొండ కొత్త బస్టాండ్ వద్ద ఉన్న ఓ వైద్యుని వద్దకు కడుపునొప్పితో వచ్చిన పొగిళ్ల గ్రామానికి చెందిన మహిళకు యూఎస్‌జీ స్కానింగ్ చేయాల్సిందిగా రేడియాలజిస్ట్?కు సిఫార్సు చేస్తూ గత నెల 26న చీటీపై సంతకం పెట్టి పంపించారు. ఆ రిపోర్టుతోనే చికిత్స నిర్వహించారు. ఇలా స్కానింగ్ సెంటర్ నిర్వాహకుడికి సగం, వీరికి సగం డబ్బులు పంపకాలు చేసుకుంటారని విమర్శలున్నాయి. ఇటీవల వరంగల్ జిల్లాలో ఆర్ఎంపీ చేసిన వైద్యం వికటించి ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. అతడికి జ్వరం వచ్చిందని ఆర్ఎంపీ వద్దకు వెళ్తే గంట వ్యవధిలో అతడికి ఏడు ఇంజెక్షన్లు ఇవ్వడంతో ఆ యువకుడు మృతి చెందాడు.

### కార్పొరేట్ హాస్పిటల్ తరహాలో క్లినిక్

ఈ ఆర్?ఎంపీల నిర్వాకంతో అప్పుడప్పుడు కొందరి ప్రాణాలూ గాలిలో కలిసిపోతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న కేంద్రాలపై దృష్టి పెట్టాల్సిన వైద్యాధికారులు ఏదైనా ఘటన జరిగినప్పుడు హడావిడి చేయడం, తర్వాత పట్టింపు లేనట్లు వ్యవహరించడంతో కొందరు మితిమీరి వ్యవహరిస్తున్నారు. అలాగే సీజనల్? వ్యాధుల కాలంలో రక్త పరీక్షలకు సిఫార్సు చేస్తూ చికిత్సలు చేస్తున్నారు. ఆర్?ఎంపీ కేంద్రాల్లోనే మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి తరహాలో పడకలు వేసి నేరుగా గ్లూకోజ్‌లు కూడా రోగులకు ఎక్కిస్తున్నారు.

## రోగుల పట్ల సేవా భావాన్ని కలిగి ఉండాలి

• జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**టి మీడియా,అక్టోబర్ 18,ఖమ్మం:**



వైద్య వృత్తి పవిత్రమైనదని, రోగుల పట్ల సేవా భావాన్ని వైద్యులు కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో శనివారం నిర్వహించిన 2025 సంవత్సరపు వైట్ కోట్ సెర్మనిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. వైద్య కళాశాలలో సీటు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. 3 సంవత్సరాల క్రితం వైద్య కళాశాలను ఖమ్మం జిల్లాకు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలు వైద్యుల పట్ల అపార నమ్మకంతో తమ రోగాలకు చికిత్స చేయించుకునేందుకు వస్తారని, ప్రతి ఒక్కరూ వైద్యులను దైవ స్వరూపంగా చూస్తారని కలెక్టర్ తెలిపారు. ఇటీవల కాలంలో తమ కుటుంబంలోని ఒక సభ్యులకు కీలకమైన సర్జరీ నిమ్స్ ఆసుపత్రిలో విజయవంతంగా జరిగిందని, వైద్యులు లేకుండా మనకు ప్రియమైన వారి ప్రాణాలు కాపాడటం కష్టం అవుతుందని అన్నారు. వైద్య వృత్తి ఎన్నుకున్న విద్యార్థులు అకాడమిక్స్ లో పట్టు సాధించడంతో పాటు మానవ శ్రేయస్సు కోసం ప్రయత్నించాలని, మన దగ్గర వచ్చే రోగులకు పేద, ధనిక భేదం లేకుండా వారికి చికిత్స అందించాలని అన్నారు. కోయంబత్తూర్ కు చెందిన అరవింద్ అనే ఆప్తమాలజిస్ట్ తన కెరీయర్ లో వేల మందికి చికిత్స అందించి కంటి చూపు కాపాడారని, అదే విధంగా ఇక్కడ ఉన్న వైద్యులు కూడా సేవా భావంతో ఉండాలని అన్నారు. వైద్య కోర్సులో ప్రాక్టికల్ పరిజ్ఞానం కోసం క్షేత్రస్థాయిలో

మిగతా 4లో...

## మేము ఎంతో...మా వాటా అంతే

• గర్జించిన బీసీ సంఘాలు • బిమద్దతుగా పాల్గొన్న అఖిల పక్ష పార్టీలు

**టి మీడియా,అక్టోబర్ 18,ఖమ్మం జిల్లా బ్యూరో:**



తెలంగాణ రాష్ట్రంలో మా జనాభా.ఎంతో...మాకు అంత వాటా...కావాలి..పాలకుల కుట్రలను సహించేది లేదు...బీసీ కులాలకు 42శాతం రిజర్వేషన్లు ఖరారు చేయాల్సిందే....లేకపోతే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమం తరహా లో రాష్ట్రంలో మరో ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడుతుంది...అంటూ పలువురు బీసీ సంఘాల నాయకులు హెచ్చరించారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ కులాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర వ్యాప్త బంద్ లో భాగంగా ఖమ్మం లో చేపట్టిన బంద్ విజయవంతమైంది. బంద్ లో బీసీ సంఘాల తో పాటు సీపీయం,సిపిఐ,ఎం.ఎల్.మాస్ లైన్ ,న్యూడెమోక్రసీ,కాంగ్రెస్, బిఆర్ ఎస్ నాయకులతో పాటు పలువురు ఎస్సి,ఎస్టి కుల సంఘాల నాయకులు మద్దతు గా పాల్గొన్నారు.బంద్ సందర్భంగా తొలుత తెల్లవారు జామున వారు ఖమ్మం బస్ డిపో ముట్టడి కార్యక్రమం నిర్వహించారు.అదేవిధంగా పాత బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు. అఖిల పక్ష నాయకులు

మిగతా 4లో...

## నాణ్యమైన బొగ్గు సరఫరా చేయాలి



3లో...

# బీసీ బందు విజయవంతం

- **జేపీసీ కన్వీనర్స్ పిండిప్రోలు రామమూర్తి**



**టీ మీడియా, అక్టోబర్ 18, ఖమ్మం :**
బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ కొంతమంది కోర్టుకు వెళ్లడంతో రిజర్వేషన్లు ఆగే పరిస్థితి వచ్చింది రిజర్వేషన్ పరిరక్షించుకోవడం కోసం రాష్ట్ర వ్యాప్త బంధు బీసీ జేపీసీ చైర్మన్లు శ్రీ ఆర్ కృష్ణయ్య గారు జాజుల శ్రీనివాస్ గౌడ్ గారి ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా బందు ప్రకటించి ఈ రోజున ఖమ్మం జిల్లాలో మా ఆధ్వర్యంలో బంధు విజయవంతమైంది బీసీలకు బిచ్చం కాదు మేమంతోమా వాటా అంతా జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తా అని కాంగ్రెస్ ప్రభుత్వం అంటే మా వాటా మాకు కావాలని కొట్లాడుతున్నావ్ స్థానిక సంస్థలతో పాటు చట్టసభల్లో విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో కూడా మా వాటా మాకు రావాలి ఇప్పటికైనా అన్ని పార్టీలు సహకరించాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అఖిలపక్షాన్ని ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి దగ్గరికి తీసుకువెళ్లాలికేంద్ర ప్రభుత్వం కూడా పార్లమెంట్లో బిల్లు పెట్టి నైన్త్ షెడ్యూల్లో చట్టం చేయాలని అప్పుడే మాకు న్యాయం జరుగుతుందని అన్ని పార్టీలు బంద్ ప్రకటించినందుకు చాలా సంతోషం వారు చిత్తశుద్ధి చూపించుకోవాల్సిన అవసరం ఉంది బీసీలపై కపట ప్రేమ కాదు నిజమైన ప్రేమ ఉంటే కాంగ్రెస్ పార్టీ మరి రాహుల్ గాంధీ గారు పార్లమెంట్లో లేవనెత్తాలా ప్రతిపక్షంలో ఉన్నారు అలాగే బీజేపీ పార్టీ కూడా పార్లమెంట్లో బిల్లు చేసి 70 ఏళ్ల అయినా బీసీలకు న్యాయం జరగడం లేదు రాజకీయంగా పదవులు మాకొద్దా మేమెంతో మాకు అంతా సర్పంచ్ కాంచి ఎంపీ ఎమ్మెల్యే వరకు మా రిజర్వేషన్లు మాకు కావాలని దీని జిల్లా వ్యాప్తంగా రాబోయే రోజుల్లో ఉధృతం చేస్తాం అన్ని పార్టీలకు మా విన్నపం వాళ్ల మీద వీళ్లు వీళ్ళ మీద వాళ్ళు చెప్పడం కాదు చిత్తశుద్ధి చూపియ్యాలి తప్పకుండా పార్లమెంట్లో బిల్లు పెట్టించి మాకు న్యాయం జరిగే వరకు అన్ని పార్టీలు ఉద్యమించాలి బందుకు సహకరించిన అన్ని పార్టీలకు మరియు బీసీ సంఘాలు కుల సంఘాలకు ఇందు సహకరించిన వ్యాపారస్తులకు ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం ఈ బందులో పాల్గొన్నవారు డాక్టర్ కె వి కృష్ణారావు గారు నాగ రామాచారి యామ రవికుమార్ లింగనబోయిన పుల్లారావు, మోత్కూరు వెంకటేశ్వర చారి పోతగాని రమణ కుమార్ చెన్నోజు పుల్లయ్య మొరం పాపారావు నాగరాజు యాదవ్ పద్మాచారి గునిగంటి వీరన్న దుంపటి సందీప్ మసనం శివరామకృష్ణ, జక్కుల ప్రకాష్ పడిశనబోయిన రమేష్ రాపోలు రాంబాబు గద్దె వెంకటరామయ్య, అనుముల సోమయ్య కేతనబోయిన నాగేశ్వరరావు, అమృతం మల్లికార్జున్, మసనం శివ నాగేశ్వరరావు కూరపాటి సతీస్ పాల్గొన్నారు.



## శతఉత్సవాలను జయప్రదం చేయండి

- **సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**

**టీ మీడియా , అక్టోబర్ 18, సింగరేణి (కారేపల్లి):**
భారత కమ్యూనిస్టు పార్టీ(సిపీఐ) డిసెంబర్ 26న జరిగే వసంతాల ఉత్సవాల బహిరంగ సభను ఘనంగా జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. శనివారం కారేపల్లి క్రాస్ రోడ్ లో పుచ్చకాయల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కారేపల్లి కామేపల్లి మండలాల సంయుక్త కౌన్సిల్ సభ్యుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు..పార్టీ ఉత్సవాలను ఇంటింటా ప్రచారం చేస్తూ నిధులు సమీకరణ చేయాలని కోరారు. జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ అన్ని వర్గాలకు అజాతశత్రువు అని మన పార్టీ ఎప్పుడు కావాలని వ్యాపార వర్గాన్ని గాని ఉద్యోగ వర్గాన్ని గాని రైతాంగా కార్మికులు గాని ఇబ్బందులు పెట్టలేదని మనం ఎవరు దగ్గరకు పోయినా మన పార్టీకి ఉదారంగా నిధులు ఇస్తారని గ్రామ శాఖలు కమిటీలుగా ఏర్పడి నిధి వసూళ్లకు ప్రణాళిక వేసుకొని విజయవంతం చేయాలని కోరారు.కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు నుండి అనేక నిర్బంధాలకు గురైన అనేక మంది జైలు జీవితం గడిపారు. పేద ప్రజల అభ్యున్నత కోసం తమ ఆస్తులను త్యాగాలు చేశారని భవిష్యత్తు కమ్యూనిస్టుల దేనని అన్నారు ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, ఏపూరి లతా దేవి,జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ,కారేపల్లి కామేపల్లి మండలాల కార్యదర్శులు పాపిని సత్యనారాయణ, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉంగరాల సుధాకర్, పుచ్చకాయల వెంకటకృష్ణ, తాతా వెంకటేశ్వర్లు,బానోతు దల్ సింగ్, జనం శెట్టి భూషయ్య,నామ అప్పారావు, పాటి అంతరామయ్య, పురం వెంకట్ ,వెంకటరెడ్డి ,బండి శ్రీను, బాబు సింగ్ ,సలీం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో సామాజిక న్యాయం -ఎమ్మెల్యే

- **అప్పాయిగూడెం జీపీ భవన శంకుస్థాపన**



**టీ మీడియా, అక్టోబర్ 18, సింగరేణి (కారేపల్లి):**
కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలోనే సామాజిక న్యాయం జరుగుతుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్ అన్నారు. శనివారం కారేపల్లి మండలం అప్పాయిగూడెం లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ. 20 లక్షలతో నిర్మించనున్న పంచాయతీ కార్యాలయ భవనం వైరా ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కావాలని సీఎం రేవంత్ రెడ్డి శాసనసభలో బిల్లు ప్రవేశ పెట్టారన్నారు. దానిని ఆమోదించకుండా బిజెపి ప్రభుత్వ ద్వంద వైఖరి అవలంబిస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో పేదల అభివృద్ధి లక్ష్యంగా పథకాలు అమలు జరుగుతున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదల సొంతింటి కల సాకారం అవుతుందని,విడతల వారిగా పేదలందరికీ ఇండ్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందన్నారు.ఖరీఫ్ లో రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. దానికి తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.

**స్థల దాతకు సన్మానం**

అప్పాయిగూడెం గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి స్థలం దానం చేసిన దాతలను వైరా ఎమ్మెల్యే సన్మానించారు. పంచాయతీకి మూడు గంటల స్థలాన్ని దాతలు రమేష్ చంద్రగుప్త ను వైరా ఎమ్మెల్యే శాలవతో సన్మానించారు. దాతల దాతృత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.శ్రీనివాసరావు, తహసిల్దార్ అనంతుల రమేష్, ఎంపీవో మల్లెల రవీంద్ర ప్రసాద్, డిఈ కరుణాకర్ రెడ్డి ,రాజశేఖర్ కాంగ్రెస్ నాయకులు తలారి చంద్రప్రకాష్ ,పగడాల మంజుల,బానోత్ రామ్మూర్తి, బానోత్ దేవ్లా నాయక్, ఇమ్మడి తిరుపతిరావు ,అడ్డగోడ ఐలయ్య, మేదరి వీరప్రతాప్(టోనీ), ధారావత్ వినోద్, గుగులోత్ బీముడు,వాంకుడోత్ గాంధీ, హనీఫ్,ధారావత్ భద్రు,మల్లెల నాగేశ్వరరావు, తోగర శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## వలస గొర్ల కాపరి పై వ్యక్తి దాడి

**టీ మీడియా, అక్టోబర్ 18, ముదిగొండ :**
పమ్మి గ్రామంలో అతి బాధాకరమైన సంఘటన జరిగింది. మిర్యాలగూడ వడ్లగూడ గ్రామానికి చెందిన బతుకుతెరువు కోసం మేకలను కాసుకుంటూ జీవనం సాగిస్తున్న వలస గొర్ల కాపరిని ముదిగొండ మండలం పమ్మి గ్రామపంచాయతీ కి చెందిన వ్యక్తి తన పొలంలో మేకలు పడ్డాయని గొర్ల కాపరిని చితకబాదిన సంఘటన గ్రామంలో కలకలం సృష్టించింది. అన్యం పుణ్యం ఎరగని గొర్ల కాపరపై వ్యక్తి దాడి చేయడం ఆయన అహంకారానికి నిదర్శనం అని గ్రామస్తులు అంటున్నారు. గొర్ల కాపరి పై దాడి చేసిన వ్యక్తి కోపంతో రగిలిపోతూ విచక్షణ రహితంగా గాయపరిచిన సంఘటన మమ్మల్ని ఎంతగానో బాధించిందని గ్రామస్తులు చెప్తున్నారు. ఇలాంటి ఘటన ఇంకెక్కడ జరగకూడదని దాడి చేసిన వ్యక్తిపై పోలీస్ శాఖ వారు కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని పమ్మి గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని దర్యాప్తు చేసి దాడి చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## బంద్‌కు సంపూర్ణ మద్దతు

- **కొత్త సీతారాములు**



**టీ మీడియా, అక్టోబర్ 18, ఖమ్మం :**
బిసి రిజర్వేషన్ల బిల్లు ఆమ్డెదించాలని అఖిల పక్షాలు , కుల సంఘాల ఆధ్వర్యంలో జరిగిన బంద్ లో పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియజేసిన కాంగ్రెస్ శ్రేణులు మున్నూరు కాపు పటేల్స్.. ఈ సందర్భంగా పాత బస్టాండ్ సెంటర్ లో జరిగిన అఖిల పక్షాల ఆధ్వర్యంలో జరిగిన సభలోకొత్త సీతారాములు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని తీర్మానం చేస్తే ఆ బిల్లును వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ జరిగిన బంద్ కు సంపూర్ణ మద్దతు తెలియచేసిన వివిధ రాజకీయ పార్టీల వారికి, కుల సంఘాల వారికి ధన్యవాదాలు తెలియచేసారు.. కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు పుచ్చకాయలు వీరభద్రం, వై విక్రమ్, యర్రా శ్రీనివాసరావు, నారాల నరేష్ మోహన్ నాయుడు ,బాణాల లక్ష్మణ్ రాపర్తి శరత్,, యల్లంపల్లి వెంకట్రావు,భాగం అజిత, నాగుల్ మీరా,వంజాకు లక్ష్మీ నారాయణ, కొమ్మెర సంగయ్య , కేంబసార్థి నాగేశ్వరరావు ,సైదులు తోట మధు కొండాం , వెంకన్న బాబు, జి శ్రీదేవి, చెరుకూరి పూర్ణ ,జివివిఎల్ నరసింహారావు, సత్యాల మధు, కాసిన్ని శ్రీనివాసరావు, కోనేటి నారాయణ, మెరుగు వెంకట్, మరియు బండారు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ సాధన బంద్ విజయవంతం

**టీ మీడియా, అక్టోబర్ 18, సింగరేణి (కారేపల్లి):**
తెలంగాణ రాష్ట్రం లో బీసీ 42 శాతం రిజర్వేషన్ సాదన కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో శనివారం కారేపల్లిలో రాష్ట్ర బంద్ విజయవంతమైంది. అఖిలపక్ష నాయకులు కారేపల్లి లో ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి దుకాణాలు ప్రభుత్వ ప్రైవేటు సంస్థలను బంద్ చేయించారు.కారేపల్లి బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో చేశారు. సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో కారేపల్లి క్రాస్ రోడ్డు గాంధీనగర్ సెంటర్లలో బంద్ ను నిర్వహించారు. బీసీ రిజర్వేషన్లపై గవర్నర్, కేంద్ర ప్రభుత్వ వైఖరిని నాయకులు నిరసించారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, కేశగాని ఉపేందర్, తలారి



దేవ ప్రకాష్, ముక్కా సీతారాములు, అన్నవరపు కృష్ణ, పాసిని నాగేశ్వరరావు, కరకపల్లి రాయమల్లు, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాష్, దారావత్ భద్రు, పొలగాని శ్రీనివాస్, అడ్డగోడ ఐలయ్య బానోత్ హిరాలాల్, హార్షానాయక్, జూపల్లి కృష్ణ, టిఆర్ఎస్ నాయకులు డొంకెన రవీందర్, పాలిక సారయ్య, పిల్లి వెంకటేశ్వర్లు, మణికొండ నాగేశ్వరావు, గంగరబోయిన మురళి , న్యూ డెమోక్రసీ నాయకులు వై ప్రకాష్, సక్రు టిడిపి నాయకులు గంగరబోయిన శ్రీనివాస్, చిన్ని శ్రీనివాస్ , దుగ్గేంపూడి కొండలరావు తదితరులు పాల్గొన్నారు



# జెండాలన్నీ ఏకమైన వేళ

- బయ్యారం క్రాస్ రోడ్ లో ధర్నా

**టి మీడియా, అక్టోబర్ 18,పినపాక ప్రతినిధి:**
బిసి లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బిసి బంద్ కార్యక్రమానికి పినపాక మండలంలోని అన్ని రాజకీయ పార్టీలు ఏకమయ్యాయి . శనివారం ఉదయం ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్, జానంపేట ప్రధాన సెంటర్లలో వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బి సి బంద్ కు సహకరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేంతవరకు పోరాటం ఆగదన్నారు. బంద్‌కు మద్దతు తెలుపుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్, టిడిపి, సీపీఐ, సిపిఎం పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

**టి మీడియా, అక్టోబర్ 18, ముదిగొండ :**
మండలంలోని వెంకటాపురం ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న హెచ్ఎం సీహెచ్ వెంకటేశ్వర్రావు, టీచర్ కృష్ణమూర్తి ఉద్యోగొన్నతిపై మరొక పాఠశాలకు బదిలీ అయ్యారు. కాగా శనివారం సన్మాణ కార్యక్రమం స్కూల్ ఆవణంలో నిర్వహించారు. గ్రామస్తులు వారు స్కూల్‌కి చేసిన సేవలను కొనియాడారు. వారిని గ్రామ పెద్దలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





## నాణ్యమైన బొగ్గు సరఫరా చేయాలి

- బాదావత్ వెంకన్న

**టీ మీడియా, అక్టోబర్ 18, రామవరం :**
వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని, బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధిగమించి రవాణాకు ఎటువంటి ఆటంకాలు కలుగకుండా ముందస్తు జాగ్రతలతో బొగ్గు ఉత్పతి అయ్యేలా చూడాలని సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బాదావత్ వెంకన్న అన్నారు. శనివారం కొత్తగూడెం ఏరియాలో ఆయన పర్యటించారు. కొత్తగూడెం ఏరియాలోని ఆర్.సి.హెచ్.పి, వికే కోల్ మైన్ అలాగే అనుమతులు రానున్న వికే సి.హెచ్.పి లను వివిధ విభాగాధిపతులతో కలిసి పరిశీలించారు. ముందుగా కొత్తగూడెం ఏరియాలోని ఆర్.సి.హెచ్.పి నందు గల కార్యాలయంలో ఆర్.సి.హెచ్.పి ప్లాన్ ను తనిఖీ చేసి అనంతరం వాగన్ లోడింగ్ పాయింట్ ను పివికే బంకర్ లోడింగ్ అలాగే జీ -6 కోల్ బాడీ వెహికల్ లను తనిఖీ చేశారు.కోయగూడెం నుండి వస్తున్న ఓసి బొగ్గును తనిఖీ చేసి జీ -6, జీ-14 ఇతర గ్రేడ్లను ఎలా గుర్తిస్తున్నారో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు వీకేసీఎం వ్యూ పాయింట్ ను తనిఖీ చేశారు. నూతనంగా అనుమతులు రానున్న వీకే సి హెచ్ పి లను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్, సంబంధిత ప్రాజెక్ట్ ఆఫీసర్లు ఉపరితల గనుల వివరాలను వివరించారు. ఈ సందర్భంగా రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జీఎం ఎం.శాలెం రాజును అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉపరితల గనుల్లో ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలతో బొగ్గు ఉత్పత్తి తీయాలని సూచించారు.రైలు మార్గం ద్వారా జరుగుతున్న బొగ్గు రవాణాను పరిశీలించారు. బొగ్గు గ్రేడ్ లను పరిశీలించి నాణ్యమైన బొగ్గును సరఫరా చేయాలనీ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ కె.సూర్యనారాయణ రాజు, ఏజీఎం సివిల్ సీహెచ్ రామకృష్ణ, వీకే సీఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.రమేశ్, ఏజెంట్ పద్మావతి ఖని రామ్ భరోస్ మహాతో, మేనేజర్ పద్మావతి ఖని ఎం వి ఎన్ శ్యాంప్రసాద్, ఇన్‌చార్జి ఆర్.సి.హెచ్.పి అజ్మీర శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బందు రోజున పిల్లల ప్రాణాలతో చెలగాటం

- ఉపాధ్యాయులే దగ్గర ఉండి ఇలా పంపిస్తే ఎలా...
- ఏదైనా జరగరాని ఘటన జరిగితే బాధ్యత ఎవరిది..

**టీ మీడియా,అక్టోబర్ 18, సింగరేణి(కారేపల్లి):**
రాష్ట్రవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ కోసం బంద్ కొనసాగుతున్న వేళ, శాంతినగర్ లో జరుగుతున్న క్రీడలకు కారేపల్లి జెడ్పీఎస్ హైస్కూల్ విద్యార్థులను ట్రాలీల్లో ఎక్కించి పంపడం కలకలం రేపింది. బంద్ కారణంగా రవాణా సౌకర్యాలు సరిగా లేనప్పటికీ, ఉపాధ్యాయులే స్వయంగా విద్యార్థులను ప్రమాదకరంగా ట్రాలీల్లో కిక్కిరిసి ఎక్కించి పంపడం మండల ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు . ప్రభుత్వం పిల్లల భద్రతపై ఎన్నో నిబంధనలు విధించినా, వాటిని పక్కనబెట్టి ఉపాధ్యాయులు స్వయంగా ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం విచారకరం అని



స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదీ బంద్ రోజు. రాష్ట్రంలో బీసీ సంఘాలు 42 శాతం రిజర్వేషన్ కోసం బంద్ చేపట్టగా, రహదారులపై వాహనాల రాకపోకలు స్తంభించాయి. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలను ట్రాలీల్లో తరలించడం అనేది ప్రమాదాన్ని ఆహ్వానించుకున్నట్టే అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఒక్క చిన్నపాటి తప్పిదం జరిగినా, ఎన్నో చిన్న ప్రాణాలు మట్టిపాలు అవుతాయి. ఇది నిర్లక్ష్యం కాదు నేరం అని తల్లిదండ్రులు అంటున్నారు. సంబంధిత విద్యాశాఖ అధికారులు ఈ ఘటనపై తక్షణ విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రిజర్వేషన్ కోసం పోరాటం జరగొచ్చు, కానీ పిల్లల భద్రతను పణంగా పెట్టి కాదు అంటూ సామాజిక సంస్థలు కూడా ఆవేదన వ్యక్తం చేశాయి.



# ఆన్లైన్ బైక్ రైడర్స్‌కి గుర్తింపు కార్డులు

**టీ మీడియా, అక్టోబర్ 18, ఖమ్మం :**
ఖమ్మం నగరంలో ఆన్లైన్ బైక్ రైడర్స్అ సోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిరోజు ఆన్లైన్ లో సర్వీస్ చేస్తున్న 250 మంది బైక్ రైడర్స్ కి గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. శనివారం ఖమ్మం ఆన్లైన్ బైక్ రైడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గుర్తింపు కార్డులు మొదటి విడతగా పంపిణీ చేస్తున్న కార్యక్రమంలో బైక్ రైడర్స్ అసోసియేషన్ సంఘం అధ్యక్షులు షేక్.అహ్మద్ తో కార్యదర్శి నరసింహారావు కలిసి బైక్ రైడర్స్ కి గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు షేక్.అహ్మద్ మాట్లాడుతూ.. ఆన్లైన్ బైక్ రైడర్స్ సర్వీసులు చేస్తున్న రైడర్స్ కి మన సంఘం తోడు ఉంటుందని ఏ ఆపద వచ్చినా కూడా సంఘం ముందడుగు లో ఉంటుందని మీరు రాత్రిపూట ఆన్లైన్ బైక్ సర్వీస్ లో ఏదైనా జరగరానిది జరిగిన కూడా బైక్ రైడర్స్ అసోసియేషన్ సంఘం మన ఫ్యామిలీ లెక్క తోడు ఉంటుందని ఏ ఒక్క చిన్న సమస్య వచ్చినా కూడా సభ్యత్వం తీసుకున్న ప్రతి సభ్యుడికి తోడు నీడగా వెనక ఉండి సమస్య తీర్చేందుకు తోడు ఉంటుందని వివరించారు.. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీలు జానీ, రాంబాబు, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్, బైక్ రైడర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అశ్వారావుపేటలో దొంగతనం

**టీ మీడియా, అక్టోబర్ 18,అశ్వారావుపేట:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో దొంగతనం ఘటన కలకలం రేపింది. అదృష్టం పరీక్షించుకోవడానికి లిక్కర్ షాప్ టెండర్ కోసం బ్యాంకుకు వెళ్లిన వ్యక్తికి పెద్ద దెబ్బ తగిలింది. నగదు తీసుకుని బ్యాంకు ముందు నిలిచిన అతని చేతిలోని డబ్బు సంచిని కేటుగాళ్లు ఎత్తుకెళ్లారు.వివరాల్లోకి వెళ్తే.. అశ్వారావుపేటకు చెందిన రాజు అనే హెూటల్ యజమాని శనివారం ఎస్బీఐ బ్రాంచ్ వద్దకు వచ్చాడు. రాష్ట్రంలో లిక్కర్ షాప్ టెండర్లు జరుగుతున్న నేపథ్యంలో చలానా తీయడానికి ఆయన బ్యాంకు వద్దకు వచ్చాడు. టెండర్ చలానా మొత్తం రూ.3 లక్షలు కాగా, తన దగ్గర అప్పటికి రూ.2.50 లక్షలు మాత్రమే ఉన్నాయి. మిగిలిన రూ.50 వేల రూపాయలు తన మరో బ్యాంకు అకౌంట్ నుంచి తీసుకురావాలని భావించాడు.అయితే అదే సమయంలో బైక్ కవర్‌లో ఉంచిన రూ.2.50 లక్షల నగదు సంచిని గుర్తు తెలియని దుండగుడు ఎత్తుకెళ్లాడు. ఈ దృశ్యం అక్కడి సీసీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డయింది. నిందితులు ముందుగానే ప్లాన్ చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. బాధితుడు రాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా దొంగల ఆచూకీ కోసం గాలిస్తున్నారు. ఈ సంఘటనతో స్థానిక వ్యాపార వర్గాల్లో ఆందోళన నెలకొంది.



# బీసీ బంద్ చిత్రమాలిక

(టీ మీడియా, ఉమ్మడి ఖమ్మం బ్యూరో)

















# ఖమ్మంలో డెంగ్యూ కేసు నమోదు

- నిర్లక్ష్యంలో మున్సిపల్ ఆరోగ్య శాఖ
- మొక్కుబడిగా మందు స్ప్రే






**టి మీడియా,అక్టోబర్ 18,ఖమ్మం బ్యూరో :**

ఖమ్మం నగరం లోని స్టేషన్ రోడ్ లో ఒక డాక్టర్ కి చెందిన కాంప్లెక్స్ లో నివాసం ఉండే కుటుంబం లోని విద్యార్థి కి డెంగ్యూ జ్వరం సోకింది.వైరా లో చదువు కొనే అతను అనారోగ్యం కు గురి అవడం తో,ప్రస్తుతం ప్రభుత్వ అస్పత్రి లో చికిత్స పొందుతూన్నట్లు గ తెలిసింది.ఆ జ్వరం విస్తరణ చెందకుండా ఉండేందుకు ముందస్తగ చర్యలు లో భాగంగా 5 గురు మున్సిపల్ ప్రజరోగ్య సిబ్బంది స్టేషన్ రోడ్ లోని విద్యార్థి ఇంటి పరిసరాలు సందర్శన చేసారు.నిబంధన ల ప్రకారం పరిసరాల్లోని కనీసం 50 ఇళ్ళు సర్వే చేసి, మందు స్ప్రే కూడా చెయ్యాలి.ఒక అపార్ట్ మేంట్ లోకి వెళ్లి అక్కడి 20 కుటుంబాల వివరాలు తో పాటు, మరో 30 ఇంటి నెంబర్ లు రాసుకొన్నారు.రెండు 750 మిల్లి లీటర్లు ఉన్న బాటిల్స్ లో స్ప్రే చేసే మందు తెచ్చి ఒక్క బాటిల్ లోని 600ల ఎంల్ వాడి.ఆ బాటిల్స్ ని సమీపం లో హెూటల్ వద్ద పడవేశారు. మున్సిపల్ ప్రజరోగ్య శాఖ (గతం లో మలేరియా నివారణ శాఖ సిబ్బంది)పని తీరు కు నిదర్శనం గ ఉంది అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.డెంగ్యూ లాంటివి సోకినప్పుడు స్థానికులును అప్రమత్తం చెయ్యాల్సిన అధికారు లు అంతగొవ్యంగాఉంచడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం అనుమానాలు కు తావిస్తోంది.

# రాష్ట్ర బంద్‌కు సంపూర్ణ మద్దతు

**టీ మీడియా ,అక్టోబర్ 18, ఖమ్మం :**

42 శాతం బీసీ రిజర్వేషన్ కి మద్దతుగా ఈరోజు తెలంగాణ బంద్ కి పిలుపునివ్వడం జరిగింది. పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి ఆదేశాలతో ఈరోజు బీసీ బంద్ కు మద్దతుగా ఉదయం ఐదు గంటలకే ఖమ్మం బస్ డిపో ముందు అన్ని పార్టీలు అరుణ చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ తరఫున గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు గారు కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ గారు మరియు బీసీ నాయకులు పాల్గొనడం జరిగింది. ఎట్టి పరిస్థితుల్లో బీసీలకి 42 శాతం రిజర్వేషన్ ని కల్పించాలని వాళ్లు వారు డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు





# రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు

**టి మీడియా,అక్టోబర్ 18, ఖమ్మం రూరల్ :**

ఖమ్మం రూరల్ మండలంలోని రైతులు వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద ఖమ్మం రూరల్ మండలానికి గాను మాన్యువల్ స్ప్రేయర్లు, బ్యాటరీ స్ప్రేయర్స్, పవర్ స్ప్రేయర్స్, పవర్ టిల్లర్, బ్రష్ కట్టర్, పవర్ వీడర్ సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారి ఉమా నగేష్ తెలిపారు. ఈ నెల 21 నుండి 24వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. కావున ఆసక్తి గల రైతులు మండల వ్యవసాయ అధికారి



కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించవచ్చున్నారు. చిన్న, సన్నకారు, ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ, పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీ మీద పరికరాలు అందజేయడం జరుగుతుందన్నారు. కావున ఆసక్తి గల రైతులు దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, రైతు పాస్ పోర్ట్ ఫోటోలు (2) లతో సంప్రదించాలన్నారు. పూర్తి వివరాలకు స్థానిక ఏఈఓను సంప్రదించాలని పేర్కొన్నారు.

## విజయవంతం అయిన బీసీ బంద్

- సంఘీభావం తెలిపిన అఖిల పక్షాలు

**టీ మీడియా ,అక్టోబర్ 18, అశ్వారావుపేట**

రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ పిలుపుమేరకు అశ్వారావుపేట పట్టణంలో చేపట్టిన బంద్ విజయవంతంగా ముగిసింది. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు బందు కొనసాగ గా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ బందు కు సంఘీభావం తెలియజేశారు. పట్టణంలోని మూడు రహదారులు కలిసే ప్రధాన కూడలి నుండి పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని 42 శాతం రిజర్వేషన్లను అసెంబ్లీలో ఆమోదం తెలిపి బిల్లును గవర్నర్ కు పంపామని కేంద్రం పెద్దలు స్పందించి రాజ్యాంగబద్ధంగా బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆయన కోరారు. ఈ బంద్ కార్యక్రమంలో బీఆర్ఎస్,కాంగ్రెస్,టీడీపీ, జన సేన,బీజేపీ,సీపీఐ, న్యూడెమోక్రసీ, ఎమ్మార్పీఎస్ పాల్గొన్నాయి.
బీసీ సంఘాల జేఏసీ కన్వీనర్ కురిశెట్టి నాగబాబు నాయుడు, ఉపాధ్యాయుల సూర్య ప్రకాష్ రావు, ఫకీరయ్య, తాళం సూరి, లింగిశెట్టి వెంకటేశ్వరరావు, బుక్కూరు బుచ్చిబాబు, పసుపులేటి రామస్వామి నాయుడు, దండాబత్తులు నరేష్, తాళం ధర్మ, వేముల ప్రతాప్, పణీంద్ర, అంకోలు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# రోగుల పట్ల సేవా భావాన్ని కలిగి ఉండాలి

(మొదటిపేజీ తరువాయి...)

పి.హెచ్.సి. లలో పని చేస్తున్నప్పుడు మన దగ్గరికి రోగులు వస్తున్నారని దృక్పథంతో పని చేయాలని అన్నారు. విద్యార్థులు రీసెర్చ్ పై దృష్టి సారించాలని, ఫీల్డ్ విజిట్ లో మనకు స్థానికంగా అధికంగా కనిపించే వ్యాధులు, దానికి గల కారణాలను పరిశీలించి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ఆలోచనలు సైతం చేయాలని కలెక్టర్ సూచించారు.

అతుల్ ఘవాండే అనే రచయిత రాసిన చెక్ లిస్ట్ మేనిఫెస్టో అనే పుస్తకం విద్యార్థులు చదవాలని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉన్న ఒత్తిడిని తట్టుకుంటూ మన విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు చెక్ లిస్ట్ ఎలా తయారు చేసుకోవాలి వంటి అంశాలు క్షుణ్ణంగా ఆ పుస్తకంలో పొందుపర్చారని అన్నారు. ప్రజలకు మన పట్ల ఉన్న నమ్మకాన్ని ఎప్పుడూ నిలబెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. వైద్యులు నైతిక విలువలను తప్పనిసరిగా పాటించాలని, రోగులు మనతో చెప్పే అంశాలను అనవసరంగా ఇతరులకు తెలియజేయరాదని అన్నారు. మనం చేస్తున్న వృత్తి పట్ల మనకు సంపూర్ణ పట్టు సాధిస్తే మనకు వృత్తి పట్ల అభిరుచి పెరుగుతుందని అన్నారు. వైద్యులు ఎప్పటి కప్పుడు తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని అన్నారు. 5 సంవత్సరాల ఎంబిబిఎస్ కోర్సు సమయంలో చదువు పట్ల శ్రద్ధ పెట్టాలని, తల్లిదండ్రుల ఆశలను పిల్లలు నెరవేర్చాలని, ప్రతి ఒక్కరూ మంచి వైద్యులుగా ఎదిగి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని అన్నారు. రాబోయే సోమవారం వెలుగులు నింపే దీపావళి పండుగను మనం జరుపు కుంటామని, అనారోగ్యం అనే చీకటితో నిండిన మనిషి జీవితంలో దీపావళి పండుగ లాగా వైద్యులు కూడా వెలుగులు నింపుతారని కలెక్టర్ పేర్కొన్నారు. వైద్యులు తమ ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ పెట్టాలని, ఒత్తిడి తగ్గించుకోవాలని అన్నారు.

కార్యక్రమంలో విద్యార్థులకు కలెక్టర్ వైట్ కోట్లు అందజేశారు. విద్యార్థులచే వైద్య వృత్తి నిబద్ధతతో నిర్వర్తిస్తామని ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. శంకర్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, డా. రాజేశ్వర రావు, వైస్ ప్రిన్సిపాల్ లు డా. సరిత, డా. సృజన, డా. వేణు, డా. కిరణ్ కుమార్, డా. రాంప్రసాద్, వైద్య కళాశాల ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# మేము ఎంతో...మా వాటా అంతే

(మొదటిపేజీ తరువాయి...)




బీసీ సంఘాల నాయకులు వన్,టు,త్రీ టౌన్ ప్రాంతాలలో బంద్ నిర్వహించి ర్యాలీ గా పాత బస్టాండ్ కు చేరుకున్నారు.అక్కడి నుండి వైరారోడ్ మీదుగా జడ్పీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో నాయకులు మాట్లాడారు.

**రిజర్వేషన్ అమలు చేయకపోతే తెలంగాణాలో మరో ఉద్యమం : గుండాల కృష్ణ,బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు,బీసీ నేత**

బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని,లేనియెడల రాష్ట్రం లో తెలంగాణ ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమం తరహా లో మరో ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడుతుంది అని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, బీసీ నేత గుండాల కృష్ణ తెలిపారు.బిల్లును 9వ షెడ్యూల్ లో చేర్చి ఆమోదింప జేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల బీసీ లా ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.

**బీసీల రిజర్వేషన్ల పెంపుపై మాట్లాడేందుకు కాంగ్రెస్, బీజేపీ లకు అర్హత లేదు: న్యూడెమోక్రసీ నాయకులు గోగినేపల్లి వెంకటేశ్వర్లు**

బీసీ బిల్లు పై బిజెపి,కాంగ్రెస్ పార్టీ లకు బీసీ బిల్లు పై మాట్లాడే హక్కు లేదని న్యూడెమోక్రసీ నేత గొగినేపల్లి వెంకటేశ్వర్లు ఆరోపించారు. తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులను ఆమోదించకుండా నెలల తరబడి పెండింగ్ లో పెట్టిన బీజేపీ ,కాంగ్రెస్ లు ఇప్పుడు బంద్ లో పాల్గొంటున్నాయని మండి పడ్డారు. బీసీ ల పై ప్రేమ ఉంటే బిల్లు ఆమోదం పొందేలా చూడాలనీ డిమాండ్ చేశారు.

**బీసీ లను వంచిస్తున్న పాలకులు : భాగం హేమంతరావు,సిపిఐ నేత**

అధికారంలో ఉన్న పాలకులు తమ అవసరాలకు బీసీ లను వాడుకొని వంచిస్తున్నారని సీపీఐ నేత భాగం హేమాంతరావు ఆరోపించారు. బీసీ ల రిజర్వేషన్ల కోసం వారు చేపట్టే ఆందోళనలకు తమ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందన్నారు.

**ద్వంద్వ వైఖరి అవలంభిస్తున్న బిజెపి : పోతినేని సుదర్శన్, సిపిఐ (ఎం)నేత**

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు అవలంబిస్తూ బీసీల పట్ల ద్వంద్వ వైఖరి అవలంభిస్తోందని మండిపడ్డారు.అధికారంలో ఉండి బిల్లు ఆమోదం కోసం పోరాడటం విడ్డూరంగా ఉందన్నారు వెంటనే బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**బిజెపి వైఖరి తోనే బీసీల కు అన్యాయం: పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ నేత**

కేంద్రం వైఖరి తోనే బీసీల రిజర్వేషన్లు అమలు కావడం లేదని కాంగ్రెస్ నేత పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ల ను అమలు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. కేంద్రం వైఖరి తోనే బీసీల కు అన్యాయం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల, కుల,ప్రజా సంఘాల నాయకులు నున్నా నాగేశ్వర్రావు,దండి సురేష్,కొత్తా సీతారాములు,యర్రా శ్రీనివాసరావు నూనె శశిధర్,ఆవుల అశోక్, మీగడ రామారావు,వై.విక్రమ్, కురాకుల నాగభూషణం,జా విద్,కనకం జనార్దన్, బొమ్మా రాజేశ్వర రావు, కత్తి నెహ్రూ,తూరుగంటి అంజయ్య, చెరుకుపల్లి నాగేశ్వరరావు, పొదిల సతీష్, లింగాల రవికుమార్, దానయ్య, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.